పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

ప్రధాన కార్యాలయము,
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, గుంటూరు.

## సర్క్యులర్

**సర్క్యులర్: 4 / 2016 / మెప్మా / ఈ1 తేదీ: 17-08-2016**

**విషయము: –** ఆంధ్రప్రదేశ్ మెప్మా – కృష్ణా పుష్కరాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పట్టణ పేదరిక నిర్మూలన మరియు రాష్ట్రాభివృద్దికి సంబందించిన పలు అంశాలపై చర్చాగోష్టి నిర్వహించుట – మార్గదర్శకాలను విడుదల చేయుటకు సంబందించి.

***

కృష్ణా పుష్కరాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పట్టణ పేదరిక నిర్మూలన మరియు రాష్ట్రాభివృద్దికి సంభందించిన పలు అంశాలపై వివిధ రంగాలలోని నిష్ణాతులను, స్వచ్చంద సేవా సంస్థలను, పారిశ్రామిక సంస్థలను, వినూత్న కార్యక్రమాలను చేస్తు ఇతరులకు మార్ధదర్శకమైన సంఘ సభ్యులను, స్వయం సహాయక సంఘ సభ్యులతో పుష్కరాలు జరుగు 12 రోజులూ చర్చాగోష్టి నిర్వహించి, ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ అభివృద్ది కార్యక్రమాలను గురించి, వారి సలహాలను మరియు సూచనలను సేకరించాలని నిర్ణయించింది.

ఇందులో భాగంగా, పుష్కరాలలో 8వ రోజైన 19వ తేది ఆగష్టు 2016 నాడు **"పేదరికం పై గెలుపు – ఉపాధి కల్పన ఆదాయ వనరులను పెంచడం"** అనే అంశంపై పట్టణ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో చర్చాగోష్టిని నిర్వహించాలని నిర్ణయించి క్రింది మార్గదర్శకాలను జారీ చేయడమైనది.

1. జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారి సహకారంతో ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా వారు వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుచుకొని జిల్లాలో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, ఆదాయ వనరుల పెంచడం అనే అంశాలపై పనిచేస్తున్న వివిధ స్వచ్చంద సేవా సంస్థలను, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి లో భాగంగా వివిధ అభివృద్ది కార్యక్రమాలను అమలు చేస్తున్న పారిశ్రామిక సంస్థలను, పేదరిక నిర్మూలన కార్యక్రమములోని నిష్ణాతులను, వినూత్న కార్యక్రమాలను చేస్తు ఇతరులకు మార్గదర్శకమైన సంఘ సభ్యులను ఆహ్వానించి 19వ తేది ఆగష్టు 2016 నాడు పైన సూచించిన అంశంపై

చర్చాగోష్టి నిర్వహించాలని ఆదేశించడమైనది. ఈ చర్చాగోష్టికి పట్టణ సమాఖ్య నుండి 5 మంది సభ్యులను ఆహ్వానించి వారికి ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుకొనేటట్లు చూడాలని ఆదేశించడమైనది.

2. టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వారు ప్రతి పట్టణంలోను సంభందిత కమీషనర్ వారి సహకారంతో 19వ తేది ఆగష్టు 2016 నాడు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా పట్టణ స్థాయిలో చర్చాగోష్టి నిర్వహించాలని ఆదేశించడమైనది. ఈ చర్చాగోష్టికి పట్టణ సమాఖ్య కార్యవర్గ సభ్యులను మరియు ప్రతి స్లమ్ సమాఖ్య నుండి 3 సభ్యులను ఆహ్వానించి వారికి వివిధ ప్రభుత్వ పధకాలపై అవగాహన పెంచాలని ఆదేశించడమైనది.

3. ప్రాజెక్ట్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మరియు టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వారు ఈసర్క్యులర్‌తో పాటు జతచేయబడిన ప్రసంగాలను మరియు కార్యక్రమ పట్టికను తప్పని సరిగా అనుసరించాలని ఆదేశించడమైనది.

4. ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా వారు పట్టణ స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో నిర్వహించిన చర్చాగోష్టిలో వచ్చిన సలహాలను మరియు సూచనలను క్రోడీకరించి మిషన్ డిరెక్టర్, మెప్మా వారికి 26 వతేదీ ఆగష్టు 2016 లోపు పంపాలని ఆదేశించడమైనది.

ఇట్లు,

**మిషన్ డైరెక్టర్, మెప్మా**
**గుంటూరు**

టు,
అన్నీ జిల్లాలలోని ప్రాజెక్టు డైరెక్టర్లకు.
ప్రాజెక్ట్ ఆఫీసర్, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్.

ప్రతి: (ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా):
అన్నీ పట్టణ ప్రాంతాల కమీషనర్‌లకు సమాచార నిమిత్తం.
అన్నీ పట్టణ మరియు స్లమ్ సమాఖ్యలకు మరియు సిబ్బందికి సమాచార నిమిత్తం.

## కృష్ణా పుష్కరాల చర్చా వేదికపై 8వ రోజు అంశం

## "పేదరికం పై గెలుపు – ఉపాధి కల్పన ఆదాయ వనరులను పెంచడం"

- పేదరికం పై గెలుపు కొసం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పేదరికం లేని సమ సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.
- ప్రతి ఒక్కరికి ఉపాది కల్పించడం తో పాటు ఆదాయ వనరులను పెంచుటే ఆశయంగా ఎన్నో కార్యక్రమాలను, పధకాలను ప్రవేశపెట్టారు.
- పేదరిక నిర్మూలన మరియు మహిళాభివృద్ది కొరకు చేపడుతున్న వివిధ పథకాలను, సేవలను సమీకృతం చేసి లబ్దిదారులకు అవగాహన కల్పించేందుకు 2015 వ సంవత్సరములో **ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికారత సంస్థ**ను ఏర్పాటు చేశారు.
- ప్రభుత్వం నిరుపేద వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు, నేత కార్మికుల, గీత కార్మికుల దయనీయ పరిస్థితులను చూసి ఈ సంస్థ ద్వారా **"NTR బరోసా"** పథకాన్ని ప్రవేశపెట్టింది. నెలకు కేవలం రూ. 200/- ఉన్న పింఛనును 5 రెట్లు పెంచి నెలనెలా రూ. 1000/– పింఛను ఇస్తూ ఇప్పటివరకు 7,04,587 మంది పేద బ్రతుకులకు బరోసా కల్పించింది.
- 80% పైగా వైకల్యం ఉన్నవారికి రూ. 1500/- పింఛను ఇస్తూ వికలాంగుల విషయంలో మరింత ఉదారత చాటుకుంది.
- రాష్ట్రంలో సుమారు అరకోటి మందికి పెన్షన్లు అందుతున్నాయి. ప్రభుత్వం ఇందుకోసం 5.5 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది.
- డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు అంతర్జాతియ మార్కెట్ ను కల్పించి ఎక్కువ ఆదాయం ఆర్జించేలా తోడ్పడుతుంది. సుమారు 500 రకాల ఉత్పత్తుల అమ్మకానికి డ్వాక్రా బజారులను మరియు డిజిటల్ మార్కెటింగ్ ను ఏర్పాటు చేసింది.
- డ్వాక్రా సభ్యులు తయారు చేసిన వస్తువులను అమ్ముకొనే విధంగా మరియు పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు కావలసిన నిత్యావసర సేవలు తక్కువ ఖర్చుతో నమ్మకమైన మరియు నాణ్యమైన సేవలు అందించేందుకు రాష్ట్రములో పట్టణ జీవనోపాదుల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.
- ఈ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయుటకు చాలా కృషి చేస్తున్నది. రాష్ట్ర విబజన తరువాత ఎన్ని ఒడిదుడుకులున్నప్పటికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం స్వయం సహాయక సంఘాలన్నింటికి పెట్టుబడి నిధి మరియు వడ్డీ తిరిగి చెల్లింపు ద్వారా సుమారు 700 కోట్ల రూపాయలను అందజేసింది.

- 2015-16 సంవత్సరములో సుమారు 2,200 వేల కోట్ల రూపాయలను బ్యాంకు ఋణ సౌకర్యాన్ని అందజేసింది అంతేకాకుండా వడ్డీలేని ఋణ సౌకర్యాన్ని కూడా కల్పించింది.
- **"చంద్రన్న బీమా పథకం"** ద్వారా 70 సంవత్సరముల లోపు వయస్సు కలిగి నెలసరి ఆదాయం రూ. 15,000/- కన్నా తక్కువ ఉన్న 1.50 కోట్ల అసంఘటిత కార్మికులందరికి 50 లక్షల రూపాయలు లబ్ది కల్పించడం జరిగింది.
- నైపుణ్యాభివృద్ది శిక్షణలు ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి అత్యుత్తమ మానవ వనరుల కేంద్రంగా మన రాష్ట్రాన్ని మలుస్తోంది. గత సంవత్సరంలో 38 వేలకు పైగా యువతకు శిక్షణ ఇచ్చింది. ఈ సంవత్సరములో 72 వేల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- 2015-16 సంవత్సరములో జీవనోపాదుల ద్వార 1.23 లక్షల కుటుంభాలకు ప్రతినెల 3,500 రూపాయల అధనపు ఆదాయం సమకూర్చడం జరిగింది. 2016-17 సంవత్సరములో జీవనోపాదుల ద్వార 2.00 లక్షల కుటుంభాలకు 800.00 కోట్ల వార్షిక అధనపు ఆదాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. అంతే కాకుండా 2019 నాటికి ప్రతి కుటుంభానికి నెలకు 6,000 రూపాల అధనపు ఆదాయం కల్పించాలనే లక్ష్యాన్ని పెట్టుకోవడం జరిగింది.
- 2015-16 సంవత్సరములో 9,817 మహిళా ఆరోగ్య సమితీలను ఏర్పాటు చేసి వారి ద్వార ఆరోగ్య సూత్రాలను ప్రచారం చేయడం జరిగింది. అలాగే ప్రతి పట్టణానికి 10 మంది కమ్యునిటి డాక్టర్లను తయారు చేసి వారి ద్వార ఉచిత బీ.పి, షుగరు పరీక్షలు చేయడమే కాకుండా ప్రధమ చికిత్స కూడా చేసేవిదంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.
- 2015-16 సంవత్సరములో దేశంలోసె మొదటి సారిగా 57 జనరిక్ మెడికల్ షాపులను డ్వాక్రా సంఘాల ద్వారా స్థాపించి అతి తక్కువ ధరలకే పేదలకు మందులు అందించడం జరుగుతుంది.
- పట్టణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠాశాలలో చదువుతున్న విద్యార్ధిని విద్యార్ధులకు ఉన్నత విద్యను అందించేందుకు ఉచిత ఐ.ఐ.టీ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.
- **నీరు – మీరు** పథకం ద్వారా లక్షల ఎకరాలలో పంతలకు నీరందించి పంటలు ఎండిపోకుండా చేసి వ్యవస్వాయ దిగుబడులు పెంచేందుకు కృషి చేస్తుంది.
- **వనం – మనం** కార్యక్రమం ద్వారా లక్షల చెట్లను నాటించే కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తుంది.
- ఆడవారి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించేలా చర్యలు తీసుకొంది. 2019-2020 నాటికి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించేలా లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది.
- 2015-16 సంవత్సరములో 55,000 మంది వీధి వ్యాపారులను గుర్తించడం జరిగింది. 2016-17 సంవత్సరములో వారికి గురింపు కార్డులను మంజూరు చేయడం, కామన్ ఇంటరెస్ట్

గ్రూపులుగా ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చి, బ్యాంకు ద్వార ఆర్ధిక సహాయం అందించి ఆదాయం పెంచే పనులు చేపడతాము.

- 2015-16 సంవత్సరములో 1,800 మంది కేటరింగులో శిక్షణ ఇవ్వడం ద్వార వారే చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసుకొని జీవనోపాది పొందుచున్నారు.
- 2016-17 సంవత్సరములో అత్యంత దుర్బరమైన జీవితం సాగించే ర్యాగ్ పిక్కర్స్, పందుల పెంపకం దారుల లాంటి నిస్సహాయులను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ఇప్పించి, బ్యాంకుల ద్వార రుణాలు ఇప్పించి ఆరోగ్య కరమైన, సుస్తిరమైన జీవనోపాదులను కల్పించి వారి పిల్లలకు చదువుతోపాటు నైపుణ్యంతో కూడిన శిక్షణలను ఇప్పించి అన్ని రకాల సహాయాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.
- అన్నీ సంక్షేమ పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు తప్పని సరి చేసింది. తరగతి గదులను డిజిటలైజ్ చేయడం ద్వారా రెసిడెన్షియల్ స్కూలు విద్యర్ధులకు ఆధునిక విద్యావిధానాన్ని పరిచయం చేసింది.
- మగవాళ్ళకు ధీటుగా మహిళలు అన్నీ రంగాలలో రాణించగలరనే నమ్మకంతో విజయవాడలో మహిళలకు **"షీ ఆటో పధకం"** క్రింద ఆటోలను పంపిణీ చేసింది.
- 2015 సెప్టెంబర్ 2 న ప్రభుత్వం **"కాపు కార్పోరేషన్"** ను ఏర్పాటు చేసి కాపుల జీవన ప్రమాణంలో సమున్నత మార్పుకు శ్రీకారం చుట్టి 100 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ సారి బడ్జెట్‌లోఈ మొత్తాన్ని 10 రెట్లు పెంచుతూ 1000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.
- పేదవాడి ఇంట నిజమైన పండుగ వాతావరణం ఉండాలని ప్రతి ఒక్కరు పండగను సంతోషంగా జరుపుకోవాలనే ఆకాంక్షతో **"చంద్రన్న సంక్రాంతి కానుక"**, **"చంద్రన్న క్రిస్మస్ కానుక"**, **"చంద్రన్న రంజాన్ తోఫా"** క్రింద వివిధ రకాల వస్తువులను ఆయా పండగ నెలలో ఉచితంగా అందించడం జరుగుతోంది.
- ప్రతి పేదవాడి ఆదాయ వనరులను పెంచడం, ప్రతి ఒక్కరికి ఉద్యోగం లేదా ఉపాది అవకాశం కల్పించడం ద్వారా పేదరికం పై గెలుపునకు కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కృష్ణా పుష్కరాల సందర్భంగా బాసటగా నిలుద్దాం.

**జై హింద్......... జై జన్మభూమి.........**